క్లుప్తంగా

నాగిరెడ్డిపేట తహసీల్దార్‌గా లక్ష్మణ్



నాగిరెడ్డిపేట : నాగిరెడ్డిపేట తహసీల్దార్‌గా బి లక్ష్మణ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన మహేందర్‌కుమార్ శుక్రవారం ఎల్లారెడ్డికి బదిలీ అయ్యారు. దీంతో బిచ్కుంద తహసీల్దార్ లక్ష్మణ్‌ను నాగిరెడ్డిపేటకు బదిలీ చేశారు. లక్ష్మణ్‌ను ఎంపీపీ రాజ్‌దాస్, ఎంపీడీవో రఘు సన్మానించారు.

పశు వైద్యాధికారిగా విజయ్



మద్నూర్ : మండలంలోని మేనూర్ పశువైద్య శాల అధికారిగా బండివార్ విజయ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. నాలుగు నెలలుగా ఆయన డిప్యుటేషన్‌పై వెళ్లారు. అధికారులు డిప్యుటేషన్‌ను రద్దు చేయడంతో మేనూరులో బాధ్యతలు స్వీకరించారు. ఆయనను సర్పంచ్ విఠల్‌గురుజీ, గ్రామస్తులు సన్మానించారు.

ఎయిడ్స్‌పై కళాజాత



సదాశివనగర్ : సదాశివనగర్‌లోని ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఉప సర్పంచ్ వంకయల రవి, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న చెరుకు క్రషింగ్

సదాశివనగర్ : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం నాటికి లక్షా 58వేల 734 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు తెలిపారు.

విజ్ఞానయాత్రలో బీబీపేట విద్యార్థులు



బీబీపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞానయాత్రకు వెళ్లారు. యాత్రలో భాగంగా రామప్ప, లక్నవరం, వరంగల్‌లోని భద్రకాళి ఆలయం, వరంగల్ ఖిల్లా, వేయి స్తంభాల గుడిని సందర్శించారు. హెచ్‌ఎం రామేశ్వర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నగదు అందజేత

పిట్లం : మండలంలోని చిన్నకొడప్‌గల్‌లో వడ్ల లక్ష్మి ఇల్లు కాలిపోయింది. విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు శనివారం బాధిత కుటుంబానికి రూ.ఐదు వేల నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కిషన్, కాశిరెడ్డి, నారాయణరెడ్డి, వేణుగోపాల్, లక్ష్మీనారాయణ, రమణగౌడ్, బెజుగం చంద్రశేఖర్, రాజుసేట్, ధన్నారం సంతోష్ పాల్గొన్నారు.

బల్దియాలో 31,343 దరఖాస్తులు

కామారెడ్డి టౌన్ : ప్రజాపాలన కార్యక్రమం శనివారం ముగిసింది. కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో చివరి రోజు 2,664 దరఖాస్తులు వచ్చాయి. దీంతో మున్సిపల్ పరిధిలో మొత్తం 31,343 దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

సర్టిఫికెట్ అందజేత



భిక్కనూరు : భిక్కనూర్‌కు చెందిన రాష్ట్ర సబ్ జూనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు శరత్‌చంద్రకు ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు. ఆ పోటీల సర్టిఫికెట్‌ను శనివారం తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి పాల్గుణపాల్ అందజేశారు. ఈ సందర్భంగా శరత్‌చంద్రను ఆయన అభినందించారు.

ఎమ్మెల్యే కేవీఆర్‌కు ఆహ్వానం



భిక్కనూరు: అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 22న మండల కేంద్రంలో నిర్వహించనున్న కార్యక్రమాలకు రావాలని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని శ్రీరామ దండు ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం ఆహ్వాన పత్రం అందజేశారు. సందుగారి రవీందర్‌రెడ్డి, చల్ల లక్ష్మణ్, పబ్బ కిరణ్, తమ్మల సాయికుమార్, సామల భగీరథ్ ఉన్నారు.

ముగిసిన ప్రజాపాలన

సాక్షి, నెట్‌వర్క్ : ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం శనివారం ముగిసింది. చివరి రోజు పలు గ్రామాల్లో గ్రామసభలు పెట్టి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను మండల అధికారులు పరిశీలించారు. బాన్సువాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయా కాలనీల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఆయా దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. రాజంపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదును ఆయన పరిశీలించారు.



నాగిరెడ్డిపేట మండలం చీనూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



నస్రుల్లాబాద్ మండలం లింగంపల్లిలో..



చందాపూర్‌లో..



చిన్న తడ్గూర్‌లో..



బాన్సువాడలో దరఖాస్తులు స్వీకరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి



ముస్తాపూర్‌లో..



ఎల్లారంలో..



బీబీపేటలో దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న సిబ్బంది



రాజంపేటలో పరిశీలిస్తున్న ఆర్డీవో



నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో..

పాఠాలు అర్థమయ్యేలా బోధించాలి

లింగంపేట : పాఠ్యాంశ బోధనలో పునశ్చరణ, మౌలిక సామర్థ్యాలు, కీలక పదాలు, పఠన కృత్యాలు, అవగాహన కృత్యాలు, మూల్యాంకనం, తదితర సోపానాలు ఉండాలని తొలిమెట్టు రాష్ట్ర పరిశీలకుడు కిషన్ అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల, శెట్పల్లి ఉన్నత పాఠశాలల్లో జరిగిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఎఫ్ఎల్ఎన్ బోధనలో మార్పు రావాలన్నారు. పాఠ్య ప్రణాళిక ఆధారంగా బోధనభ్యాస సామగ్రి ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలన్నారు. జిల్లా సమన్వయకర్తలు వెంటేశ్వర్లు, నర్సయ్య, అర్చన, మండల నోడల్ అధికారి శౌకత్‌అలీ, హెచ్‌ఎంలు కోటేశ్వర్‌రావు, రాజయ్య, కాంప్లెక్స్ కార్యదర్శులు రాములు, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్ : విద్యార్థులకు సక్రమంగా పాఠాలు బోధించాలని తొలిమెట్టు రాష్ట్ర బృందం ఎస్ఆర్‌పీలు వెంకటేశ్వర్లు, అర్చన, నర్సయ్య, కిషన్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి జెడ్పీ బాలికల పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశానికి వారు హాజరయ్యారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి వారి స్థాయికి తగ్గట్టుగా బోధించి ప్రయోజకులను చేయాలని సూచించారు. ఎంఈవో వెంకటేశం, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రాజులు పాల్గొన్నారు.



లింగంపేటలో అవగాహన కల్పిస్తున్న కిషన్

కనీస సామర్థ్యాలు పెంపొందించాలి



నిజాంసాగర్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని ఎంఈవో దేవిసింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి ఏ గ్రేడ్ వచ్చేలా చూడాలన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం రామచందర్ పాల్గొన్నారు.

10 నుంచి కేపీఎల్ టోర్నీ

బాన్సువాడ రూరల్ : మండలంలోని కొత్తాబాదిలో కేపీఎల్(కొత్తాబాది ప్రీమియర్ క్రికెట్ లీగ్) ఈ నెల 10 నుంచి నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు కల్యాణ్, షాదుల్లా, నాగిరెడ్డి తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సంక్రాంతి సెలవుల్లో టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.25వేలు, ద్వితియస్థానం పొందిన జట్టుకు రూ.15వేల నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేస్తామన్నారు. ఆసక్తి గల యువకులు 9704735808, 9949494045 నంబర్లకు సంప్రదించాలన్నారు.

యోగాతో ఆరోగ్యం



రామారెడ్డి : యోగాను దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని యోగా గురువు బడి రాములు అన్నారు. ఉప్పల్‌వాయిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. యోగా అధ్యక్షుడు పోలోబోయిన సత్యం మాట్లాడుతూ.. యోగా చేస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. యోగా గురువు రాములును సన్మానించారు. రాజనర్సింహారెడ్డి, తోరణాల సుధాకర్, గడ్డం గంగారెడ్డి శంకర్, నాగభూషణం, పాఠశాల హెచ్‌ఎం నిట్టూరి ఆనందరావు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని మంత్రికి వినతి



బిచ్కుంద : సీపీఎస్ విధానం, 317 జీవోను రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు గురువారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు వినతి పత్రం అందించారు. ప్రజా పాలనలో భాగంగా మంత్రి ఎల్లారం గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయులు మంత్రిని కలిసి వినతి పత్రం అందించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులు అహ్మద్ షేక్, రాథోడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

బాన్సువాడ : ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి అడివయ్య డిమాండ్ చేశారు. శనివారం బాన్సువాడ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు.



మాట్లాడుతున్న అడివయ్య

ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బస్వరాజు, జిల్లా అధ్యక్షుడు గంగాధర్‌చారి, గంగారం, గొల్ల గంగాధర్ ఉన్నారు.

ఆర్టీసీ డిపోలో వనభోజనాలు



బస్‌డిపోలో వనభోజనాలు చేస్తున్న కార్మికులు

బాన్సువాడ : ఆర్టీసీ ఆర్‌ఎం ఆదేశాల మేరకు బాన్సువాడ బస్ డిపోలో శనివారం వనభోజనాలు నిర్వహించారు. కార్మికులకు వివిధ క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ఆర్‌ఎం సరస్వతి అందజేశారు. కార్మికులతో కలిసి వనభోజనాలు చేశారు. డీఎం సరితదేవి, డిప్యూటీ డీఎం శంకర్, సిబ్బంది ఉన్నారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు



మద్నూర్ : మద్నూర్ మండల కేంద్రానికి చెందిన 50 మంది అయ్యప్ప స్వాములు శనివారం కేరళలోని శబరిమలకు బయలుదేరి వెళ్లారు. మండల కేంద్రానికి సమీపంలో జాతీయ రహదారిపై గల అయ్యప్ప సన్నిధానంలో గురుస్వాములు వైభవంగా అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. లక్ష్మణ్ గురుస్వామి ఆధ్వర్యంలో స్వాములకు ఇరుముడిని కట్టారు.

పాఠశాలకు ప్రహరీ నిర్మించరూ!



తాడ్వాయి : మండలంలోని దేవాయిపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గ్రామం మధ్య లో ఉండడంతో పాఠశాల చుట్టూ ఇళ్లు ఉన్నాయి. దీంతో గ్రామస్తుల పాఠశాల ఆవరణలో నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే కుక్కలు, పశువులు కూడా పాఠశాల ఆవరణలో తిరుగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మనోహర్‌రావు

కామారెడ్డి అర్బన్ : పీఆర్‌టీయూ (తెలంగాణ) జిల్లా అధ్యక్షుడు అంభీర్ మనోహర్‌రావును యూనియన్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తు రాష్ట్ర అధ్యక్షుడు ఎం చెన్నయ్య ఉత్తర్వు లు ఇచ్చారు. మనోహర్‌రావు మాట్లాడుతూ తెలంగాణకు సంబంధించి రాష్ట్ర అధికార ప్రతినిధిగా మరింత విజయవంతంగా తన బాధ్యత లు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి



కుర్తిలో ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



దేశాయిపేట్‌లో..

బాన్సువాడ : బాన్సువాడలో శనివారం పీఆర్‌టీయూ క్యాలెండర్లను జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేస్తామన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఒప్పంద ఉద్యోగుల రెండు నెలల వేతనాలు ఇప్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు సంతోష్ జెట్టి, నాగరాజు, విఠల్ యాదవ్, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, హమీద్, దుర్గాప్రసాద్, హాజీ, వేణుగోపాల్, గంగాధర్, శ్రీధర్, భార్గవ్ పాల్గొన్నారు.

పిట్లం : మండలంలోని కుర్తిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకు ముందు పీఆర్‌టీయూ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎంఈవో దేవిసింగ్, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు నారాయణ, బన్సీలాల్, నార్యా, పరమేశ్వర్‌రెడ్డి, గణేష్‌రావు, మాణిక్యరావు, సంతోష్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

బాన్సువాడ రూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని దేశాయిపేట్ జెడ్పీ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డితో కలిసి 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు అంబర్‌సింగ్, విజయ్, గైని శంకర్, సుంక్య పాల్గొన్నారు.

సుదర్శన హోమం

మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్‌లో ఇటీవల నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా శనివారం సుదర్శన నరసింహ హోమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.



మల్లన్న ఉత్సవాలు ప్రారంభం



మల్లన్న ఆలయంలో మైలపోలు కార్యక్రమం నిర్వహిస్తున్న భక్తులు

కామారెడ్డి రూరల్ : కామారెడ్డి పట్టణ శివారులోని దేవునిపల్లిలో శనివారం మల్లన్న జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం రాత్రి ఒగ్గు కళాకారులు మోతె రాజయ్య ఆధ్వర్యంలో స్వామి వారికి మైల తీయడం కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం గ్రామ దేవతకు కొబ్బరికాయలు, గుమ్మడి కాయలు కొట్టి పూజలు చేయనున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. వీడీసీ అధ్యక్షుడు మర్కంటి స్వామి, భోజన్నగారి రాజు పాటిల్, గూడెల్లి గంగాధర్, ద్యావరి నవీన్, నాగల్ల స్వామి, సాకలి నర్సింలు, లద్దూరి క్రిష్టాయాదవ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

కామారెడ్డి రూరల్: దేవునిపల్లిలో మల్లన్న జాతరకు రావాలని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిని నవచైతన్య యూత్ సభ్యులు శనివారం ఆహ్వానించారు. ఆలయం వద్ద మంగళవారం సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన, నవ చైతన్యయూత్ క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఈ జాతరకు హాజరు కావాలని కోరారు. యూత్ అధ్యక్షుడు రమేష్, నీలం సురేష్, నవీన్‌కుమార్, శ్రీనివాస్, స్వామి, రాజేందర్, నవీన్, కల్యాణ్, రవి కుమార్, కాసర్ల రాజలింగం ఉన్నారు.



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న యూత్ సభ్యులు

రాములోరి అక్షింతల శోభాయాత్ర

సాక్షి, నెట్‌వర్క్: అయోధ్య శ్రీరామ మందిర పూజిత అక్షింతల శోభాయాత్రను జిల్లాలోని పలు గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాముడి అక్షింతలకు ఆలయాల్లో పూజలు చేసి, ఇంటింటికీ పంపిణీ చేశారు. శోభాయాత్రకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. శ్రీరామ తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు, హిందూ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



తుజాల్‌పూర్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



కామిశెట్టిపల్లిలో..



మొగాలో..



దోమకొండలో..



భిక్కనూరులో..



ఎల్లారెడ్డి మండలం దేవునిపల్లిలో..



లింగంపేటలో..